# తెలుగు శాఖ అభివృద్ధి – నివేదిక

తెలుగుశాఖ, పాలమూరు విశ్వవిద్యాలయం, ప్రధానకేంద్రంలో(మెయిన్ క్యాంపస్)లో పాలమూరు విశ్వవిద్యాలయం గౌరవ ఉపకులపతి ప్రొ.యల్. బి. లక్ష్మీకాంత్ రాథోడ్ గారి ఆధ్వర్యంలో పి. జి తెలుగు కోర్స్ 2021 విద్యాసంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. తెలుగు శాఖ ప్రథమ అధ్యక్షులుగా డా. మన్నెమోని కృష్ణయ్య గారు పాలమూరు విశ్వవిద్యాలయం ప్రధానకేంద్రంలో పనిచేస్తూ, తెలుగు శాఖ అభివృద్ధికి నిరంతం కృషిచేస్తున్నారు. ప్రారంభంలో ఈ శాఖలో అధ్యాపకులుగా డా. మన్నెమోని కృష్ణయ్య డా. బి రవీందర్ గౌడు గార్లు విధులు నిర్వహించారు. తదుపరి డా. జె. తిరుపతయ్య, రాఘవేందర్ రావు గార్లు విదుల్లో చేరడం జరిగింది. తెలుగు శాఖ తదుపరి అధ్యక్షులు గా డా. నెమ్మికంటి సంధ్యా రాణి గారు విధులు నిర్వర్తిస్తున్నారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో శాఖ ప్రారంభించిననాటి నుండి నేటివరకు ఎం. ఏ తెలుగు పి. జి విద్యార్థులు నాలుగు బ్యాచ్ లలో 179 మంది విద్యార్థులు ప్రవేశం పొందడం జరిగింది.

మెదటి రెండు బ్యాచ్ లు (2021–2023,2022–2024) వందశాతం ఉత్తీర్ణత సాధించడం డిపార్ట్ మెంట్ తొలివిజయం అని చెప్పుటకు గర్వపడుతున్నాము. తెలుగు శాఖలో పరిశోధన కూడా ప్రారంభించ బడినది. ప్రప్రథమంగా తెలుగు శాఖ పాలమూరు విశ్వవిద్యాలయంలో పిహెచ్. డి పరిశోధకులకు తొమ్మిది మందికి ప్రవేశం కల్పించడం జరిగింది. నెట్,జె.ఆర్.ఎఫ్ పొందిన ముగ్గురు పరిశోధకులకు కూడా ప్రవేశం కల్పించడం ద్వారా పాలమూరు విశ్వవిద్యాలయంలో పరిశోధన ప్రారంభమైయింది. పాలమూరు విశ్వవిద్యాలయం ప్రధాన కేంధ్రంలో గల తెలుగు శాఖలో ఎన్నో సాహిత్య సభలు సమావేశాలు జరిగాయి. విద్యార్థులకు కవితాపోటీలు, దేశభక్తి, జానపద గేయాల పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. కాళోజీ, దాశరథి, శ్రీశ్రీ, సి. నా. రె, జాషువా, సురవరం, విశ్వనాథ సత్యనారాయణ మొదలగు మహాకవుల వర్ధంతులు, జయంతులు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో దాగిన కవిత్వ సృజనను వెలికి తీయడంతో పాటు తెలుగు సాహిత్యం యొక్క గొప్పదనాన్ని దశదిశల చాటడం జరుగుతుంది. మా తెలుగు శాఖలో 'శాఖా గ్రంథాయం' కూడా ఏర్పాటు చేయడం జరిగింది. విశ్వవిద్యాలయంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, తెలుగు వారి ఆచారాలు, పండుగలు, జానపద కళలు, ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఉగాది, బతుకమ్మ, బోనాలు తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా పాలమూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పరంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలుగు శాఖ అధ్యాపకులు మరియు విద్యార్థులు ప్రతి ఒక్కరు తెలుగు శాఖ అభివృద్ధికి తమవంతుగా కృషిచేస్తున్నారు.

## ధన్యవాదాలు